
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 27 డిసెంబర్ 2024



## నేటి నుండి గేటుకారేపల్లి-పోచారం రైల్వేగేటు బందు




## పారిశ్రామిక వేత్తల కోసమే కాంగ్రెస్ పనిచేసింది

**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దేశ విచ్ఛిన్నాన్ని కోరుకుంది**

**ఖమ్మంలో సీపీఐ శతజయంతి వేడుకల్లో పార్టీ నేతలు**

**ఖమ్మం** : కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష అని, యావత్ దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఖమ్మంలో గురువారం నిర్వహించిన సీపీఐ శతజయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. పుట్టుక నుంచే తమ పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నదని గుర్తుచేశారు. దాదాపు ఒకే సమయంలో అవిర్భవించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) దేశ విచ్ఛిన్నాన్ని కోరుకుందని విమర్శించారు. కానీ.. తాము మాత్రం కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశామని గుర్తు చేశారు. అదే సమయంలో కాంగ్రెస్ మాత్రం పారిశ్రామిక వేత్తల కోసం, సంపన్న వర్గాల కోసం పని చేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఖమ్మంలో భారీ ఎర్ర కవాతును నిర్వహించారు. అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన మహాసభలో పార్టీ నేతలు ప్రసంగిస్తూ పార్టీ పోరాట చరిత్రను వివరించారు.




## మాకు న్యాయం చేయండి...

# బాధితురాలు గోడు



ఇంటి స్థలంతో పాటు భూమికి సంబంధించి నెలకొన్న సమస్యపై మాకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకి పోలంపల్లి గ్రామానికి చెందిన బాధితురాలు మోకాళ్ళ సమ్మక్క పలువురు మహిళలు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను వేడుకున్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో వై ఎస్ ఎన్ గార్డెన్ కు క్రిస్టమస్ క్రిస్టమస్ విందుకు విచ్చేసిన ఎమ్మెల్యేను బాధితురాలు కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు.

## అందరి ఆరాధ్య దైవం ఏసుప్రభు

**క్రీస్తు బోధనలే ప్రజలకు మార్గదర్శకాలు.**

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.**



# శ్రీతేజను పరామర్శించిన బీఆర్ఎస్ బృందం



**హైదరాబాద్ :** సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి కిమ్స్ లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను చెప్పిన మాజీ మంత్రి టి .హరీష్ రావు నేతృత్వం లోని బీ ఆర్ ఎస్ నేతల బృందం పరామర్శించింది. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పింది. హరీష్ రావు మాట్లాడుతూ .దురదృష్టకరమైన ఘటన లో గాయపడిన శ్రీతేజ్ ను కేసీఆర్ సూచనతో బీ ఆర్ ఎస్ నేతలం పరామర్శించాం. శ్రీతేజ్ కోలుకుంటున్నారు ,వైద్యానికి శ్రీతేజ్ స్పందిస్తున్నారు. .శ్రీతేజ్ కు స్పర్శ కూడా మెరుగైందని డాక్టర్లు చెబుతున్నారు. భగవంతుడి దీవెనలతో శ్రీ తేజ్ కోలుకుని మళ్ళీ మామూలు మనిషిలా బయటకు రావాలని కోరుకుంటున్నామని అన్నారు. .కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం భాస్క ర్ రావు నేతృత్వం లో శ్రీతేజ్ కు మంచి వైద్యాన్ని అందిస్తోంది. తొక్కిసలాట లో మరణించిన రేవతి కి మా ప్రగాఢ సానుభూతి. తాను మరణిస్తున్నా కొడుకు శ్రీ తేజ్ ను రక్షించుకోవడానికి రేవతి పడ్డ తపన మనం చూశానీ.వతి అందరి మనసు ను కరిగేలా చేసింది. .ఇక్కడ రాజకీయాలు మాట్లాడే సందర్భం కాదు. ప్రతిపక్షాల పై సీఎం రేవంత్ నెపాన్ని నెడుతున్నపుడు రాజకీయాలు మాట్లాడలేక ఉండని పరిస్థితి. సంధ్య థియేటర్ ఘటన జరిగిన పది రోజులకు సీఎం ,మంత్రులు స్పందించారు. గురుకులాల్లో చనిపోతున్న పిల్లల కుటుంబాలను రేవంత్ రెడ్డి ,ఆయన మంత్రివర్గం ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. గురుకులాల పిల్లల మాతృ మూర్తుల శోకాన్ని సీఎం ఎందుకు గుర్తించడం లేదు. చట్టం అందరికీ సమానమే అంటున్న సీఎం రేవంత్ కొండారెడ్డి పల్లి లో మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య కు కారణమైన వారిని ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు. సాయిరెడ్డి రాసిన ఆత్మహత్య లేఖలో ఉన్న తన సోదరులపై రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోరు ? రేవంత్ రెడ్డి సోదరులను కనీసం పోలీస్ స్టేషన్ కు కూడా పిలవరా ? సినీ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రభుత్వం చర్చల గురించి రాష్ట్ర ప్రజలు ఏమనుకుంటున్నారో అందరికీ తెలుసు . ప్రేమానురాగాలతో మనసులు గెలవాలి కానీ భయాందోళనలు సృష్టించి కాదు. రాష్ట్రానికి మంచి జరిగితే అందరం హర్షించాలని అన్నారు.

# సమ సమాజ స్థాపనే సిపిఐ ధ్యేయం

**సిపిఐ జిల్లా నేత,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు**




**కోరుట్ల :** శ్రమజీవుల హక్కుల రక్షణ అభ్యున్నత కోసం శక్తి వంచన లేకుండా సమసమాజ స్థాపనే ధ్యేయంగా అనునిత్యం పేదల పక్షాన పోరాడింది కమ్యూనిస్టు పార్టీయేనని సిపిఐ జిల్లా నేత, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు..గురువారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం సి. ప్రభాకర్ భవన్లో సిపిఐ జెండాను ఎగరవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా పలువురు సిపిఐ నేతలు మాట్లాడుతూ భారతదేశంలో 26 డిసెంబర్ 1925 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల లోకి అడుగుపెడుతున్న శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు.. జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిందని అన్నారు.హైదరాబాద్ నిజాం రాజు రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నిన వాడికి భూమి కావాలని జరిగిన ఉద్యమ పోరాటాలలో 4000 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని 5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు పంచిందన్నారు ఈ పోరాటగటం చరిత్రలో నిలిచిందన్నారు.. 1952లో మొదటిస్వాతంత్ర ఎన్నికలలో 61 మంది లోక్సభ స్థానంలోపోటీపడి గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ 23 స్థానాలలో గెలుపొంది ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించిందన్నారు పార్లమెంట్ బ్యాంక్ జాతీయ మైనవని భూసంస్కరణల కార్మికుల అనుకూలమైన చట్టాలు రూపకల్పన తదుపరి కాలంలో ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం గృహహింస చట్టం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇంకా అనేక సాధించబడిందన్నారు... నాటినుండి నేటి వరకు పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు.. ప్రభుత్వాలు పాలకులు మారిన పేద కార్మిక రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.. ఇలాంటి వాటిపై బలమైన ఉద్యమ పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు..ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా, సిపిఐ జిల్లా నేతలు ఎండి ముక్రం, ఉస్మాన్, ఎన్నం రాదా, రామిల్ల రాంబాబు, సాంబార్, మహేష్ ,కొక్కుల గంగాధర్, తిప్పర్తి రమేష్, అందే వంశీకృష్ణ ,సమీర్, గుండేటి పోశెట్టి, దాసరి మనోహర్, ఎస్ కే చాంద్, పాషా తదితరులు పాల్గొన్నారు..

# పాలేరు డివిజన్ ప్లీనంను విజయవంతం చేయండి

-సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్.

పాలేరు డిసెంబర్26 ప్రజా జ్యోతి

ఈనెల 29న సిపిఎం పాలేరు డివిజన్ విస్తృత స్థాయి సమావేశం(ప్లీనం) విజయవంతం చేయాలని సిపిఎం పాలే డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈనెల 29,ఉదయం 10 గంటలకు సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి పార్టీ డివిజన్, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు, ముఖ్యులు హాజరు కావాలని, ఈ సమావేశం లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ పాల్గొంటారని తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇంతవరకు చేయలేదని ప్రభుత్వం వెంటనే ఆయా బ్యాంకులో ,సొసైటీల పరిధిలో రూ .2.లక్షల రైతు రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, షేక్. బషీరుద్దీన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి ,బిక్కసాని గంగాధర్, కర్ణబాబు,గన్య నాయక్, వెంకటేశ్వరరావు, విజయ, మండల కమిటీ సభ్యులు రాధాకృష్ణ, శ్రీను, వెంగళరావు, నరసింహారావు, ఉపేందర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.




## రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన మట్టా



సత్తుపల్లి డిసెంబర్26 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల పాకల గూడెం రోడ్ లో మానస్ రక్త పరీక్ష కేంద్రం ను పాకల గూడెం గ్రామానికి చెందిన షేక్ సల్మా ఏర్పాటు చేసుకున్నారు. ఈ రక్త పరీక్ష కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యక్తిగతంగా జీవితాన్ని స్థిరపరచుకునేందుకు,ఎన్నో మార్గాలు ఉన్నాయని, అలాంటి మార్గంలో ఇదొక్కటి అని, ప్రభుత్వ ఉద్యోగాల పైనే ఆధారపడకుండా,ఇలాంటి అవకాశాలు చూసుకొని జీవితంలో స్థిరపడవచ్చు అని అన్నారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన),కోలగట్ల చెన్నకేశవరావు ,కావేటీ అప్పారావు, జల్లిపల్లి వాసుదేవరావు, ఐత్తుల నారాయణ, కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేష్, యామాల ముత్యాలరావు, , కొండపల్లి పాల్గొనుడు, పారేపల్లి బాలాజీ, షేక్ సుభాని, నడ్డి రాంబాబు, సోయం వెంకటేశ్వరావు, కోడపాక గాంధీ, కాలసాని నాగేశ్వరావు, కువరపు శివ, వాడే మల్లేష్, మలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

రామకృష్ణ భావ ప్రచార పరిషత్ కు 25వేలు వితరణ.

## దాతలు సేవలు అభినందనీయం ఎంఎల్ఏ మట్టా



సత్తుపల్లి డిసెంబర్26 ప్రజా జ్యోతి.

ఈనెల 28,29 తారీకులలో సత్తుపల్లిలో జరుగుతున్న రామకృష్ణ భావ ప్రచార పరిషత్ తెలంగాణ 6వ భక్త సమ్మేళనానికి రు..25 వేల రూపాయలను శారద రెసిడెన్సి, రామకృష్ణ యోగ సమితి తరపున యోగా మాస్టర్ అయిన చల్లగుండ్ల అప్పారావు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు గురువారం చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు దాతలు సహకరించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు చేయాలంటే కచ్చితంగా దాతలు సహకార అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, నాయుదు వెంకటేశ్వరరావు,పులి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు తదితరులున్నారు.

## సుబ్బారావు మృతికి నివాళులర్పించిన మువ్వా

సత్తుపల్లి డిసెంబర్26 ప్రజా జ్యోతి.



మండల పరిధిలో తాళ్ళమడ గ్రామానికి చెందిన మండలపు సుబ్బారావు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు వారి స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట దొడ్డ రాజేంద్రప్రసాద్,సాయి,కిషోర్ కోటేశ్వరరావు తదితరులున్నారు.

# అందరి ఆరాధ్య దైవం ఏసుప్రభు









-క్రీస్తు బోధనలే ప్రజలకు మార్గదర్శకాలు.

-వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.

కారేపల్లి, డిసెంబర్ 26, ప్రజా జ్యోతి:

అందరి ఆరాధ్య దైవం ఏసుప్రభువు అని క్రీస్తు పుట్టినరోజున పండగలా ప్రజలు జరుపుకుంటున్నారని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి వై ఎస్ ఎన్ గార్డెన్ యందు గురువారం పాస్టర్స్ పేలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావు పర్యవేక్షణలో మండల పాస్టర్ సంఘం అధ్యక్షులు ప్రేమ్ సాగర్, సెక్రటరీవిలియం కేరి,పాల్ రాజ్ లాజరస్ మోసెస్ బాల కృష్ణ ప్రసాద్ మోషే ఆధ్వర్యంలోక్రిస్టమస్ సందర్భంగా ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంత ఖర్చులతో నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మండల పాస్టర్స్ బృందం ఏర్పాటుచేసిన కేకును ఎమ్మెల్యే కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ మార్గంతో ప్రతిఒక్కరి మనసు జయించవచ్చని తన జీవితంద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ ప్రతిమనిషికి మేలు చేయడమే మనందరి కర్తవ్యం అన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని మనందరి జీవితాలలో వెలుగులు నింపుకుందాం అన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలను ఆశించి ప్రభుత్వం పలు సంక్షేమ



పథకాలను అమలు చేయడంతో పాటు నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తుంది అన్నారు. అనంత ఈ సందర్భంగా ఏర్పాటు చేసినవిందును ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ తాసిల్దార్ కే .లక్ష్మి, ఆర్ ఐ జార్జి, సిఐ తిరుపతి రెడ్డి, కారేపల్లి ఎస్సై ఎన్. రాజారామ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పెదబోయిన ఉమాశంకర్, నర్సింగ్ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ హీరోలాల్, ధారావత్ బద్రు నాయక్, ధారావత్ వినోద్, తాజుద్దీన్, వాంకుడోత్ గోపాల్ నాయక్, మేదరి వీర ప్రతాప్ టోనీ,ఎమ్ డి యాకూబ్ అలీ, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి. బాధితురాలు గోడు

**-పోలీసులు పిలిస్తే నాకు ఫోన్ చెయ్.**

**-ఎమ్మెల్యే భరోసా.**

**కారేపల్లి, డిసెంబర్ 26,ప్రజా జ్యోతి:**

ఇంటి స్థలంతో పాటు భూమికి సంబంధించి నెలకొన్న సమస్యపై మాకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకి పోలంపల్లి గ్రామానికి చెందిన బాధితురాలు మోకాళ్ళ సమ్మక్క పలువురు మహిళలు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను వేడుకున్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో వై ఎస్ ఎన్ గార్డెన్ కు క్రిస్మస్ క్రిస్మస్ విందుకు విచ్చేసిన ఎమ్మెల్యేను బాధితురాలు కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ విషయమై సంబంధిత రెవిన్యూ అధికారి డిటి లక్ష్మి, ఆర్ ఐ జార్జిలతో మాట్లాడి బాధితురాలి భూమి నిర్ధారణ చేసి హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పెద్దమనుషుల సమక్షంలో భూమికి సంబంధించి సమస్యపై మాట్లాడిన క్రమంలో సదరు పెద్ద మనుషుల పై పోలీస్ లు కేసులు నమోదు చేస్తున్నారని ఎమ్మెల్యే ఎదుట బాధితురాలు వాపోయారు. మా భూమి కి సంబంధించి ఫిర్యాదు చేస్తే పక్కన పెడుతున్నారని. ప్రత్యర్థి ఏ పిటిషన్ ఇచ్చిన మాపైనే కేసు



నమోదు చేస్తున్నారని బాధితురాలు ఎమ్మెల్యేకు తెలిపారు . దీంతో సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే ఈసారి పోలీసులు కాల్ చేస్తే నాకు సమాచారం ఇవ్వమని బాధితురాలికి భరోసా కల్పించారు. బాధితురాలు ఇంటి స్థలాన్ని ఆమెకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు.

# అయ్యప్ప స్వామి మాలదారులకు పదివేలు వితరణ

**కారేపల్లి, డిసెంబర్ 26, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి బాబా స్వామి గుడి ప్రాంగణంలో గొడుగు శ్రీను స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మకర జ్యోతి మాలదారులకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం సింగరేణి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యుడు, కాంగ్రెస్ నాయకులు పోల గాని శ్రీనివాస్ దంపతులు అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానానికి పదివేల రూపాయలు వితరణ చేసినారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలదారులు పోల గాని శ్రీనివాస్ దంపతుల పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పగడాల మంజుల, తాడ్వాయి రాములు, పిల్లి వెంకటేశ్వర్లు, ఆరెల్లి రవి, ముజ్జు, బోల్ల రామస్వామి, గురు స్వాములు బాలకృష్ణ, గొడుగు శ్రీను, బోల్ల



కొమరయ్య , జంగా వెంకటేశ్వర్లు, మేకల సతీష్, అనిల్, మకర జ్యోతి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం

**-డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు**

**-ఏర్పాట్లు పూర్తి చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో..మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో..పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది. మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నాం. ఖమ్మం జిల్లా నుండి 24 క్రీడాంశాల్లో 422 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొంది, పాల్గొననున్నారు. ఇందులో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మంది కి పైగా క్రీడాకారుల సమాచారాన్ని లిగేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. వివక్షతకు తావు లేకుండా పారా క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కప్ పోటీలో మరో ప్రత్యేకత. ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నారు.

# నేటి నుండి గేటుకారేపల్లి-పోచారం రైల్వేగేటు బందు

**కారేపల్లి, డిసెంబర్ 26,ప్రజా జ్యోతి :**

మరమ్మత్తుల నేపథ్యంలో సింగరేణి మండల పరిధిలోని గేటుకారేపల్లి పోచారం మార్గంలో గల రైల్వే గేటు నేడు శుక్రవారము నుంచి ఈనెల 31వ తేదీ వరకు సుమారు ఐదు రోజులు మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే గేటు వద్ద మరమ్మతుల నేపద్యంలో ఈనెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పూర్తిగా మూసి వేయడం జరుగుతుందని, గ్రామస్తులు, వాహనదారులు, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు సాగించుకోవాలని సూచించారు.




# వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి, ఎమ్మెల్యే



**సత్తుపల్లి డిసెంబర్26 ప్రజా జ్యోతి.**

వేంసూర్ మండల పరిధిలోని,కందుకూరు గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి కుమార్తె, కొప్పుల చెన్నారెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం రాత్రి నూతన వధూవరులకు వస్త్రాలను బహుకరించినారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, దొడ్డ రాజేంద్రప్రసాద్, సాయి, కోటేశ్వరరావు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్గీయ తాటికొండ రామారావు పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం పార్టీ నాయకులు



**పాలేరు డిసెంబర్26 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామంలో తాటికొండ. రంగయ్య గారి కుమారుడు రామారావు వ్యవసాయ క్షేత్రంలో పొలం తులుతూ సర్వీస్ వైర్ అడ్డు తొలగించే క్రమంలో వైరు తెగిపోయి కరెంట్ షాక్ తో మరణించారు వారి భౌతికపై పాలేరు డివిజన్ సిపిఎం కార్యదర్శి బండి రమేష్ పూలు ఇవాళ అర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు బషీరుద్దీన్, డివిజన్ నాయకులు గంగాధర్ ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరు వెంకటేశ్వరరావు, మండల నాయకులు చిట్టూరి వెంకటేశ్వర్లు బంధుమిత్రులు పాల్గొని నివాళులర్పించారు

# కేంద్ర ప్రభుత్వ అండతో విగ్రహాలు పెడితే ఊరుకోం..

**-అందరికీ ఒకే న్యాయం ఉండాలి..**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్**

**తల్లాడ, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్):**



ఖమ్మం జిల్లా తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్ లో అనుమతులు లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేయటంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం ఆయన తల్లాడలో మాట్లాడుతూ గతంలో ఈ రింగ్ సెంటర్లో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళిత సంఘాలు, ప్రజాస్వామికి వాదులందరూ వినతులు అందిస్తే పట్టించుకోలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎటువంటి అనుమతులు లేకుండా బిజెపి నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయటం సహేతుకం కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలందరికీ ఒకే హక్కు ఉంటుందని, అధికారం ఉందన్న అహంకారంతో కొంతమంది ఇలా వ్యవహరించటం సరైనది కాదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతకు విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకుండా బిజెపి నాయకుల విగ్రహాలకు అనుమతి ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఈ విగ్రహ అనుమతికై తల్లాడ పంచాయతీ అధికారులను వివరణ అడిగితే ఎటువంటి అనుమతులు తీసుకోలేదని వారు తెలిపారని అన్నారు. తక్షణమే విగ్రహ ఏర్పాటును నిలుపుదల చేయాలన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కాకుండా వేరే విగ్రహాలకు అనుమతులు ఇస్తే భవిష్యత్తులో తీవ్ర స్థాయిలో నష్టాలు జరిగే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

# గ్రామ దీపికగా నన్ను తొలగించే ప్రయత్నం

**-ఆవేదన వ్యక్తం చేసిన పసుపులేటి నరసమ్మ..**

**తల్లాడ, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్):**



గత ఐదు నెలలుగా తల్లాడ మండలం కొడవటిమెట్ట రెడ్డిగూడెం గ్రామ దీపికగా పనిచేస్తున్నానని, ఈ నేపథ్యంలో ఓ రాజకీయ నాయకుడు తనను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన పసుపులేటి నరసమ్మ గురువారం తన ఆవేదనను వ్యక్తం చేశారు. డ్వాక్రా మహిళల సమిష్టి తీర్మానంతో గత ఐదు నెలల నుండి గ్రామ దీపికగా విధులు నిర్వహిస్తున్నానని, ప్రస్తుతం నన్ను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆమె వాపోయింది. గ్రామస్తులందరి తీర్మానంతోనే తాను ఇన్ని నెలల పాటు పనిచేసేనని, అందుకు సంబంధించిన అర్హత పత్రాలన్నీ తన దగ్గర ఉన్నాయని పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు.

# ఆశా వర్కర్ల సమస్యల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలి

**-తమ్మినేని వీరభద్రం.**

**-ఆశా వర్కర్ల బస్సు జాతకు ఖమ్మంలో తమ్మినేని సంఘీభావం.**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయిస్తారని ఇతర సౌకర్య కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది హామీను అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రాన్ని నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు ఖమ్మం నగరానికి బస్సు జాత చేరుకోవడం జరిగింది ఈ బస్సు జాతకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంఘీభావాన్ని ప్రకటించి మద్దతుగా పాల్గొనడం జరిగింది. పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రదర్శనగా మంచి కంటి భవనంకి చేరుకొని అక్కడ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్య శాఖా మంత్రి గారికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నది. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం 2024 డిసెంబర్ 15-31 వరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్ జాతా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ బస్సు జాతకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతును తెలియజేస్తుందని సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు ఆశాల హక్కులను కాలరాస్తున్న బిజెపి పాలడుగు భాస్కర్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, యాత్ర రథసారథి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యల పైన సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా 2013లో జరిగిన 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీం వర్కర్లలో భాగమైన ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పిఎఫ్, ఎఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనైచ్యాం స్కీంను ప్రైవేటీకరణ చేయకూడదని తీర్మానం చేసింది. ఆ తర్వాత 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 10 సంవత్సరాలు దాటింది. కానీ 45వ ఐఎల్సి సిఫారసులు మాత్రం అమలు చేయలేదు. దీనివల్ల తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశాలు నష్టపోతున్నారు. కరోనా కాలంలో ఆశాల శ్రమను గుర్తించి డబ్ల్యుహెచ్ఎ గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది. కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశాల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు. పైగా ఎనౌచ్యాం స్కీంకు బడ్జెట్ను తగ్గిస్తున్నది. 19 సంవత్సరాల నుండి పని చేస్తున్న ఆశాలకు అత్యంత దుర్మార్గంగా కేవలం రూ.3,000/- లు మాత్రమే పారితోషికాలు చెల్లిస్తున్నది. పారితోషికాల పద్ధతిని రద్దు చేసి పెరిగిన ధరలకనుగుణంగా ఆశాలకు కనీస వేతనం నిర్ణయించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇది నా బాధ్యత కాదని బాధ్యతారహితంగా వ్యవరిస్తున్నది. ఇప్పుడు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ను తెచ్చింది. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను మొత్తం కాలరాయాలని నిర్ణయం చేసిందను వారు విమర్శించారు.ఎన్హెచ్ఎమ్ స్కీంలో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందినవారు. రాత్రనక, పగలనకా నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఆశాలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమే. ప్రతిరోజు ఉదయం నుండి రాత్రివరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషికాలు తగ్గించి రాస్తామని ఆశాలను అధికారులు బెదిరిస్తున్నారు. డెలివరీల సందర్భంగానైతే 2, 3 రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఆశాలు పడిగాపులు కాస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం ఆశాలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. ప్రతీ దాంట్లో 4, 5 కేసులుండాలని టార్గెట్స్ పెట్టి ఆశాలను ప్రభుత్వం టార్చర్ చేస్తున్నది. అశాస్త్రీయమైన పద్ధతిలో టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిస్తున్నారు. ఇంత చాకిరీ చేసినా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలు అడుగుతున్న రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనాన్ని మాత్రం నిర్ణయం చేయలేదు. కేవలం రూ. 9,900/-లు పనిని బట్టి పారితోషికాలు మాత్రమే చెల్లిస్తున్నారు. అనేక సందర్భాలలో ఈ డబ్బులు కూడా అందరికీ సమానంగా రావడం లేదను వారు పేర్కొన్నారు. ఆశా వర్కర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోతే రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హైదరాబాదులో అసెంబ్లీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు యాత్రకు మద్దతు ప్రకటిస్తూ పాల్గొనడం జరిగింది.సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.మంగమ్మ, కార్యదర్శి బి.అమల, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు పి.రమ్య, సిఐటియు జిల్లా నాయకులు వై విక్రమ్ తిరుమల చారి, సిహెచ్ విటల్, పెరుమాళ్ల పల్లి మోహన్ రావు,జిల్లా ఉపేందర్, మూదాం శ్రీను, శీలం నరసింహారావు, చంద్రశేఖరు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రమణ, కమల, రాణి, రాధ,విజయ తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు సుస్మితలను ఆశీర్వదించిన సైదులు నాయక్

**తల్లాడ, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్):**

వైరా నియోజకవర్గ పరిధిలోని కొనిజర్ల మండలంలోని ఉప్పలచెలక గ్రామానికి చెందిన భూక్యా సోమ్లా, జానకి దంపతుల కుమార్తె సుస్మితతో బాదావత్ నాగరాజుకు గురువారం వివాహం జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ మండల అధ్యక్షుడు బాదావత్ సైదులు నాయక్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు శ్రీనివాసరావు, బాదావత్ శోభన్, గుగులోతు నగేష్, భూక్యా సేవ పాల్గొన్నారు.



# విప్లవకారుల ఐక్యతతో ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేద్దాం రండి

**-సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఐ.వెంకన్న**

**పాలేరు డిసెంబర్26 ప్రజా జ్యోతి**



ఈనెల 28వ న హైదరాబాద్. లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ జరుగుతుంది విలీన సభను న్యూ డెమోక్రసీ పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు అందరూ సభకు హాజరై జయప్రదం చేయాలని కోరుతూ కూసుమంచి మండలం కేంద్రంలో ఆయన పోస్టల్ ఆవిష్కరణ చేశారు. అనంతర సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కూసుమంచి ఎస్.డి.ఎల్.సి కార్యదర్శి ఐ వెంకన్న మాట్లాడుతూ దేశంలోని విప్లవకారులందరూ ఐఖ్యం కావాలని , విప్లవ పార్టీల ఐక్యతతో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించవచ్చని అన్నారు. విలీన సభ ను జయప్రదం చేయాలని విప్లవ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు గోపె రవి, కొండ నాగేశ్వరరావు శావా వెంకటేశ్వరరావు ఐ ఎఫ్ టీ యు నాయకులు,కనకం గోపాల్,చెరుకుపల్లి, నాగేశ్వరరావు,నల్లగట్టి నరేష్ గోపే అనిల్ రమేష్ శ్రీను నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ కోహ్లీకి బిగ్ రిలీఫ్




**డిసెంబర్26 ప్రజా జ్యోతి**

మ్యాచ్ నిషేధం నుంచి తప్పించుకున్న కోహ్లీ..
విరాట్ కోహ్లీకి 20 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా..
బాక్సింగ్ డే టెస్టులో.. కోహ్లీ, కాన్‌స్టాస్ మధ్య వాగ్వాదంతో చర్యలు..

# మన్మోహన్ సింగ్ కన్నుమూత!




**డిసెంబర్26 ప్రజా జ్యోతి**

మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. ఈ విషయాన్ని ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఇక ఇప్పటికే ప్రియాంకా గాంధీ ఆసుపత్రికి చేరుకోగా.. కాసేపట్లో సోనియా గాంధీ ఎయిమ్స్ వెళ్లనున్నారు.

# మైసూర్‌పాక్.. రసగుల్లా!.. 'టచ్'లో ఉన్న వారి పేర్లు చూసి కంగుతిన్న పోలీసులు

**-శ్వేతాగౌడ**

**బెంగళూరు (శివాజీనగర),డిసెంబర్26 ప్రజా జ్యోతి**



అందమైన ఆమె సెల్‌ఫోన్.. పోలీసుల విచారణకు అవసరమొచ్చింది. 'మీ సెల్‌ఫోన్ ఓసారి ఇస్తారా?' అంటూ తీసుకుని పరిశీలిస్తే.. ఆమెతో 'టచ్'లో ఉన్న వారి పేర్లు చూసి కంగుతున్నారు. మాజీ మంత్రి వర్తూరు ప్రకాశ్‌తో తనకున్న స్నేహాన్ని అడ్డుపెట్టుకుని వంచనకు పాల్పడిన శ్వేతా గౌడ విచారణను బెంగళూరు కమర్షియల్ స్ట్రీట్, భారతినగర ఠాణా పోలీసులు కొనసాగిస్తున్న క్రమంలో వెలుగు చూస్తున్న వాస్తవాలు విస్మయం గొలుపుతున్నాయి. ఆమె తన ఫోన్లో వర్తూరు ప్రకాశ్ పేరును మైసూరు పాక్‌గా నమోదు చేసుకుంది. మరో భాజపా నాయకుడి పేరును గులాబ్ జామూన్‌గా, ఇంకో స్థానిక నేత పేరును రసగుల్లాగా పెట్టుకుంది. ఇలానే మరికొందరికి 'తీపి' నామధేయాలు తగిలించింది. శ్రీమంతులను లక్ష్యంగా చేసుకుని నగదు సంపాదన కోసం ఆమె గాలం వేసేదని అనుమానిస్తున్నారు. ఇప్పటికే వంచనలతో కూడగట్టుకున్న సొమ్ముతో కొనుగోలు చేసుకున్న విలాసవంతమైన కారులో తిరుగుతూ, పరపతి, పలుకుబడి ఉండేవారితో స్నేహాన్ని సంపాదించేది.

# కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీకి అస్వస్థత

**డిసెంబర్26 ప్రజా జ్యోతి**



ప్రస్తుతం సోనియా చికిత్స పొందుతున్నారు.. తల్లి సోనియా వెంట ప్రియాంకా గాంధీ ఉన్నారు.
ఇదిలా ఉంటే గురు, శుక్రవారాల్లో కర్ణాటకలోని బెలగావిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి.
ఈ సమావేశాలకు సోనియా, ప్రియాంక హాజరుకావాల్సి ఉంది.
కేవలం రాహుల్ మాత్రమే సమావేశంలో పాల్గొన్నారు..

# తెలంగాణ స్టైల్ లో భోజనం ప్రియులకు చేపల పులుసు తో స్పెషల్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరంలో ఖానాపురం తాటి బెల్లం పక్కన ఆహా ఏమి రుచి అనే విధంగా మన ఖమ్మంలో తెలంగాణ చాపల పులుసు హోటల్ ప్రారంభించడం జరిగినది . రుచికరమైన చాపల పులుసు , రొయ్యల ఫ్రై , చికెన్ కర్రీ , వెజ్ అండ నాన్వెజ్ కర్రీతో భోజనం హోటల్ ప్రారంభించడం జరిగినది . తక్కువ ధరలో రుచికరమైన భోజన పదార్థాలు రండి రుచికరమైన భోజనాలు తినండి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు పాల్గొని ప్రారంభించారు . ఈ ప్రోపరేటర్ టి కళ్యాణి , కే అశోక్ , టి. దశరథ , కె.మోహన్ , టీ.జోసెఫ్ నాయక్ , ఏ.నరేష్ , ఎం.శేషయ్య , ప్రవీణు , సాయి , అజయ్ , శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# దాసరి ఫణి కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి, ఎంపీ,ఎమ్మెల్యే,మువ్వా.



**సత్తుపల్లి డిసెంబర్26 ప్రజా జ్యోతి.**

ప్రభుత్వ ఉపాధ్యాయుడు దాసరి ఫణి కుమార్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖా మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు కృషి బైపాస్ రోడ్ లో గల వారి స్వగృహం లోకి వెళ్లి ఆయన చిత్రపటానికి ఘన గురువారం నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేసి, విధి రాతను ఎవరు తప్పించలేరని, ధైర్యంగా ఉండాలి అని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు.వారి వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మందపాటి ముత్తారెడ్డి, తోట సుజలా రాణి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,రఫీ,కమల్ పాషా, గ్రాండ్ మౌలాలి, కొప్పుల నరేందర్ రెడ్డి, వంగరి రాకేష్ లు వున్నారు.

